అలంపూర్ నియోజకవర్గం

ప్రజల మాట ప్రగతి బాట

2

నమస్తే తెలంగాణ

మంగళవారం 21 నవంబర్ 2023

## బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడికే మా మద్దతు



ఎమ్మెల్సీ చల్లాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాజోలి ఎంపీపీ రజిత

అలంపూర్, నవంబర్ 20 : నియోజకవర్గంలోని రాజోళి ఎంపీపీ రజిత రాజు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడి గెలుపుకోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు వారు సోమవారం నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. గతంలో ఎమ్మెల్యే అబ్రహం వర్గంలో ఉన్న ఎంపీపీ చల్లాపై ఉన్న నమ్మకంతో పార్టీ అభ్యర్థి విజయుడికి అధికమెజార్టీ కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు వల్లూరు కిశోర్ సూచనలు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

## నగదు పట్టివేత.. గ్రీవెన్స్ కమిటీకి అప్పగింత



పుల్లూరు చెక్‌పోస్ట్ వద్ద పట్టుకున్న నగదు

ఉండవెల్లి, నవంబర్ 20 : మండలంలోని పుల్లూరు టోల్‌గేట్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలో రూ.2,97,400 నగదును పట్టుకుని గ్రీవెన్స్ కమిటీకి అప్పగించిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. ఎస్సై బాలరాజు తెలిపిన వివరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాకు చెందిన జింకల రమణారెడ్డి ట్యాక్సీకారులో రూ.2,97,400 నగదును తీసుకొని హైదరాబాద్‌కు వెళ్తున్నాడు. చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేయగా నగదు ఉన్నట్లు గుర్తించారు. కిరాణ సరుకులను కొనుగోలు చేసేందుకు వెళ్తున్నట్లు రమణారెడ్డి చెప్పగా అందుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నగదును సీజ్‌చేసి గ్రీవెన్స్ కమిటీకి అప్పగించారు. తనిఖీల్లో ఏఎస్సై వెంకటేశ్వర్లు, హెచ్‌సీ వీరన్న, ఖాదర్, కేంద్రబలగాలు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత.. బైక్ సీజ్

మానవపాడు, నవంబర్ 20 : అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్టు ఎస్సై రాము తెలిపారు. సోమవారం కలుకుంట్లకు చెందిన చాకలి వెంకటేశ్ మండలకేంద్రంలో వైన్‌షాపు నుంచి రూ.12 వేల విలువ చేసే మద్యాన్ని ద్విచక్ర వాహనంలో తరలిస్తుండగా అమరవాయి గ్రామంలో తనిఖీలు చేస్తుండగా మద్యం సీసాలను పట్టుకున్నామని, అలాగే ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి వెంకటేశ్‌పై కేసునమోదు చేసినట్టు తెలిపారు.

## ఉచితంగా ఆంగ్లంలో శిక్షణ తరగతులు

వడ్డేపల్లి, నవంబర్ 20 : శాంతినగర్‌లో గ్లోబివిన్ అనే స్వచ్ఛంద సహకారంతో ఆంగ్లభాషా శిక్షణ కార్యక్రమం రెండునెలల పాటు ఉచితంగా నిర్వహిస్తున్నామని ధర్మచక్ర సోమవారం ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 8 నుంచి బ్యాచ్‌లు మొదలవుతాయని, అంతలోగా పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9381482738 నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.


## ఇరు వర్గాలపై కేసులు నమోదు..

మల్దకల్, నవంబర్ 20 : మండలంలోని పెద్దపల్లి గ్రామంలో సోమవారం బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య గొడవలు జరిగాయి. దీంతో రెండు వర్గాలకు చెందిన వ్యక్తులపై కేసులు నమోదు అయినట్లు ఎస్సై కల్యాణ్‌కుమార్ తెలిపారు. ఆయన వివరిస్తూ గ్రామంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే రెండు పార్టీల కార్యకర్తలు ఎదురెదురుగా రావడంతో మాటామాట పెరిగి చేతులు, చెప్పులతో ఘర్షణ పడ్డారన్నారు. ఇరు వర్గాలకు చెందిన వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. దీంతో ఇరు వర్గాలకు చెందిన వ్యక్తులపై కేసులు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

# బీఆర్ఎస్‌తోనే సుపరిపాలన

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య

అయిజ రూరల్, నవంబర్ 20 : బీఆర్ఎస్‌తోనే సుపరిపాలన సాధ్యమని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కుర్వపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో సీఎం కేసీఆర్ గ్రామాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేశారన్నారు. కేసీఆర్ దేశంలో ఎక్కడా అమలుచేయని ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని చెప్పారు.



మానవపాడులో ప్రచారం నిర్వహిస్తున్న కళాకారుల బృందం

### మానవపాడులో..

మానవపాడు, నవంబర్ 20 : బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కళాకారులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. సోమవారం మండలంలోని జల్లాపురం, మానవపాడు, అమరవాయి, పెద్దఅముదాలపాడు, నారాయణపురం గ్రామాల్లో కళాకారులు ఆటాపాటలతో



అయిజలో విజయుడికి మద్దతు తెలుపుతున్న కుర్ని సంఘం నాయకులు



కుర్వపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేత పల్లయ్య

విజయుడు గెలుపునకు సహకరించాలని కోరారు.

### బీఆర్ఎస్‌కు కుర్ని సంఘం మద్దతు

అయిజ, నవంబర్ 20 : అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడికి రోజు రోజుకూ మద్దతు పెరుగుతున్నది. సోమవారం రాత్రి పట్టణంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు జెడ్పీటీసీ పుష్ప నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి రంగారెడ్డిలు కుర్ని(నేష) సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి మద్దతు కోరారు. దీంతో సంఘం నాయకులు ఏకతాటిపై నిలిచి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆంజనేయులు, కుర్ని సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఈవీఎంలపై సంపూర్ణ అవగాహన ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి



అధికారులకు బ్యాలెట్ యూనిట్లపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల, నవంబర్ 20 : జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు పీవో, ఏపీవోలు ఈవీఎంల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు కలెక్టర్ హాజరయ్యారు. శిక్షణలో పాల్గొన్న పీవో, ఏపీవోలకు ఈవీఎం, వీవీప్యాట్లు, హ్యాండ్‌బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్‌లను పోలింగ్ కేంద్రాల్లో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలింగ్ మొదలుకొని పూర్తయ్యేవరకు బాధ్యతగా ఉండాలని, శిక్షణ తరగతులను అర్థం చేసుకొని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఉండాలన్నారు. ఈవీఎంలకు కనెక్షన్ సరిగా చేయాలని 20 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్‌లు ఉంటాయని రెండోబ్యాలెట్ యూనిట్ ఒకటో యూనిట్‌కు, ఒకటో బ్యాలెట్ యూనిట్ నుంచి వీవీ ప్యాట్‌కి కనెక్షన్ చేయాలని, వీవీ ప్యాట్ కంట్రోల్ యూనిట్‌కు కనెక్షన్ ఇవ్వాలని తెలిపారు. పోలింగ్ ప్రారంభానికి కంటే 90 నిమిషాల ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. ముందుగా సీయూలో క్లియర్‌బటన్ ప్రెస్ చేసి సీయూలో అందరు అభ్యర్థులకు 0 ఓట్లు ఉన్నాయని ఏజెంట్లకు చూపించాలన్నారు. 29న పంపిణీ కేంద్రం ప్రియదర్శిని కళాశాలలో సెక్టార్ వారిగా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను అందజేస్తామని చెప్పారు. జాబితా ప్రకారం ఈవీఎంలు, సీరియల్ నెంబర్ పోలింగ్‌స్టేషన్ కరెక్ట్‌గా ఉందో లేదో చెక్ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 20 : పీవో,ఏపీవోలు ఎన్నికలు పారదర్శకంగా జరిగేవిధంగా చూడాలని కలెక్టర్ వల్లూరుక్రాంతి తెలిపారు. అధికారులు ఈవీఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎర్రవల్లి చౌరస్తా ఏకశిల పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను కలెక్టర్ సోమవారం రోజు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మంజులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన ఏవోలు, ఏపీవోలు పోలింగ్‌బూత్‌లలో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహణ చేపట్టాలని సూచించారు. ఈవీఎం కనెక్షన్ సరిగ్గా చేయాలని 13మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున ఒక బ్యాలెట్ యూనిట్లు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, ఎమ్మార్వోలు నందిని తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో రూ.2,97,400 సీజ్ : ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, నవంబర్ 20 : ఎన్నికల కోడ్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పాటు సరిహద్దు చెక్‌పోస్టులలో పోలీస్ అధికారులు విస్తృత్తంగా వాహన తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్పీ రితిరాజ్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన తనిఖీల్లో ఉండవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పుల్లూరు చెక్‌పోస్టు వద్ద ఎలాంటి రసీదులు లేని రూ.2,97,400ను సీజ్ చేసి ఎన్నికల గ్రీవెన్స్ కమిటీ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. అనంతరం నగదుకు సంబంధించిన వ్యక్తుల వద్ద ఆధారాలను పరిశీలించి నగదును అప్పగించినట్లు తెలిపారు. కోడ్ అమల్లో ఉన్నందున నిబంధనలు పాటించాలన్నారు.